## క్లుప్తంగా

### ఎల్‌వోసీ అందజేత



కమ్మర్‌పల్లి: అమీర్‌నగర్ గ్రామానికి చెందిన హరికుప్పల చిన్నయ్య గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. నిరుపేద కుటుంబం కావడంతో వైద్య ఖర్చులు భరించలేని పరిస్థితి. ఈ విషయాన్ని స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన హైదరాబాద్‌లోని నిమ్స్ ఆస్పత్రిలో గుండె ఆపరేషన్ కోసం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ. 2.50 లక్షల ఎల్‌వోసీని మంజూరు చేయించారు. బుధవారం బాధితుడి సోదరుడు సంతోష్‌కు ఎల్‌వోసీ పత్రాన్ని అందజేశారు.

### నియామకం



వేల్పూర్: వేల్పూర్ మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కుకునూర్ గ్రామానికి చెందిన గంగవల్లి రాజేందర్‌రెడ్డి, జిల్లా కిసాన్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడిగా పచ్చలనడ్కుడ గ్రామానికి చెందిన టక్కరి గంగాధర్‌ను నియమించారు. ఈ మేరకు వారికి బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్‌రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్ప గంగారెడ్డి, నాయకులు గుడాల మోహన్, వాడి మహేందర్ పాల్గొన్నారు.

### రుణ సౌకర్యం కల్పించాలి



ఎడపల్లి(బోధన్): కౌలు రైతులకు గుర్తింపు కార్డులు అందజేసి రుణ సౌకర్యం కల్పించాలని అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మల గంగాధర్ పేర్కొన్నారు. బుధవారం ఎడపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడారు. కల్తీ విత్తన వ్యాపారులపైన కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పంటలకు బీమా పథకాన్ని వర్తింపజేయాలన్నారు. పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలన్నారు. రవి, రెంజల్ చిన్న పోశెట్టి, పల్లికొండ నలుపు సాయిలు, తదితరులు పాల్గొన్నారు.

### కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

భీమ్‌గల్: కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి రుణ సౌకర్యం కల్పించాలని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ నాయకుడు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా సకాలంలో అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరుతూ అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించి తహసీల్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. నాయకులు నర్సయ్య, శ్రావణ్, సీహెచ్ రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

### క్విజ్ వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

బోధన్: హైదరాబాద్ యూత్ కాంగ్రెస్ డిక్లరేషన్ తెలంగాణ యువ శక్తిని జాగృతం చేసేందుకు జూలై 2న నిర్వహించే రాజీవ్‌గాంధీ యూత్ ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌కు సంబంధించిన వాల్ పోస్టర్లను బుధవారం పెంటాకుర్దులో నాయకులు ఆవిష్కరించారు. నియోజకవర్గం పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులు ఆన్‌లైన్ క్విజ్ కాంపిటేషన్‌కు దరఖాస్తు చేసుకోవాలని యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి దొడ్ల రవీందర్‌రెడ్డి కోరారు. మాజీ సర్పంచ్ నాగేశ్వర్‌రావు, హున్స సొసైటీ చైర్మన్ మందర్న రవి, తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం



మాక్లూర్: ఇటీవల కాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాల్లో ఇంటి పెద్ద దిక్కును కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబాలకు బుధవారం ఆర్‌ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్ సుచరితారెడ్డి రూ.10 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ధర్మోరా గ్రామానికి చెందిన సాయన్నోల్ల శ్రీనివాస్, బొంకన్‌పల్లి గ్రామానికి చెందిన నిజాంపూర్ సాయిలు కుటుంబాలకు ఆమె సాయం అందించారు. అలాగే గుంజ్లి గ్రామానికి దూడ సుజాతకు రూ: 10 వేల ఆర్థిక సహాయం అందించారు. శ్రీనివాస్, సురేష్ పాల్గొన్నారు.

### సుంకెట్ వీడీసీ కార్యవర్గం

మోర్తాడ్: సుంకెట్ గ్రామాభివృద్ధి కమిటీని బుధవారం ఎంపిక చేశారు. అధ్యక్షుడిగా ఒడ్డెం ప్రశాంత్, ప్రతినిధిగా శ్రీరాముల శ్రీనివాస్‌లను ఎంపిక చేశారు. కొత్త కార్యవర్గం సభ్యులు శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలను నిర్వహించి పదవీ బాధ్యతలను స్వీకరించారు.

# శిథిలావస్థలో వసతి గృహం

- 50 ఏళ్ల క్రితం నిర్మించిన భవనం
- అయిలాపూర్ బాలుర వసతి గృహం దుస్థితి



అయిలాపూర్ వసతి గృహం



పెచ్చులూడిన స్లాబ్

నందిపేట్(ఆర్మూర్): నాడు ఆంధ్రప్రదేశ్ సీఎం జలగం వెంగళరావు చేతుల మీదుగా ప్రారంభోత్సవం జరుపుకున్న ప్రభుత్వ బాలుర వసతి గృహం నేడు శిథిలా వస్థకు చేరుకుంది. ఎప్పుడు కూలుతుందో తెలియని దుస్థితిలో వసతి గృహం ఉంది. ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం కొద్దిపాటి మరమ్మతులు ఉన్నా వాటిని కూలగొట్టి కొత్త వాటిని నిర్మిస్తున్నారు. కానీ 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ వసతి గృహం కూలిపోయే స్థితికి చేరుకుందని ప్రజాప్రతినిధులు, అధికారులు పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఫలితం లేకుండా పోయింది. 2013 లో అప్పటి ఇంజనీరింగ్ అధికారులు దీన్ని పరిశీలించి కూలగొట్టి కొత్త భవనాన్ని నిర్మించాలని లేకుంటే వర్షాలకు కూలిపోయి ప్రాణనష్టం జరుగుతుందని నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపారు. అయినా ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన రాకపోవడం విచారకరం.

**ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి**

ప్రస్తుతం భవనం వర్షాలకు నాని పాకురు పట్టింది. స్లాబ్ సిమెంట్ పెచ్చులూడి ఇనుప చువ్వలు కనిపిస్తున్నాయి. పిల్లర్ల సిమెంట్ రాలిపోయి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ వసతి గృహంలో ప్రస్తుతం 60 మంది వరకు విద్యార్థులు చదువుకుంటున్నారు. వర్షాకాలం వస్తుందంటే ప్రాణభయం. ప్రస్తుతానికి విద్యార్థులు డైనింగ్ హాల్‌లోనే పడుకుంటున్నారు. మరుగుదొడ్లు, స్నానపు గదులు అన్ని బాగున్నప్పటికీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే స్పందించి యుద్ధ ప్రాతిపదికన నిధులు మంజూరు చేసి కొత్త భవనం నిర్మించాలని స్థానిక ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

# సర్వమత సమ్మేళనానికి ప్రతీక తెలంగాణ

- బోధన్ ఎమ్మెల్యే మహ్మద్ షకీల్



అర్చకులకు పత్రాలు అందజేస్తున్న ఎమ్మెల్యే షకీల్

బోధన్‌టౌన్(బోధన్): సర్వమత సమ్మేళనానికి తెలంగాణ రాష్ట్రం ప్రతీక అని, అన్ని మతాల సంక్షేమమే సీఎం కేసీఆర్ ధ్యేయమని ఎమ్మెల్యే మహ్మద్ షకీల్ అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం ఆధ్యాత్మిక పండుగ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణంలోని సీఎస్ఐ చర్చికి హాజరైన ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం పాండుఫారం శివారులోని మాజ్‌బిన్ జమాల్‌ను సందర్శించి ప్రార్థనలు చేశారు. ఆ తర్వాత ఏకచక్రేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజక వర్గంలో దూప దీప నైవేద్యాల కోసం ఎంపికైన 27 మందిరాల అర్చకులకు రూ.10 వేల గౌరవ వేతనంతో కూడిన ఆర్డర్ జీవో కాపీలతో పాటు ప్రశంసా ప్రతాలను అందజేశారు. పట్టణంలోని సీఎస్ఐ చర్చి అభివృద్ధికి రూ.40 లక్షలు, మాస్‌బిన్ జమాల్ అభివృద్ధి కోసం రూ.2 లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సోహైల్, ఏఎంసీ చైర్మన్ వీఆర్ దేశాయ్, కౌన్సిలర్లు పాల్, గంగారాం, దూప్‌సింగ్, అబ్దుల్లా, నాయకులు నక్కలింగారెడ్డి, అబీద్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిట్‌నెస్ లేని బస్సులు నడిపితే చర్యలు



ఎంవీఐకి వినతి పత్రం అందజేస్తున్న నేతలు

ఆర్మూర్‌టౌన్: ఫిట్‌నెస్, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బస్‌లను నడుపుతున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆర్మూర్ డివిజన్ అధ్యక్షుడు సాయికిషోర్ డిమాండ్ చేశారు. పెర్కిట్‌లో బుధవారం తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ఎంవీఐ కార్యాలయంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ వెంకటస్వామికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ.. నిబంధనల ప్రకారం ప్రతి ఏడాది ఫిట్‌నెస్ చేయించుకోవాలని, హెవీ డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న డ్రైవర్లతో బస్సు నడిపించాలని, 25 కిలోమీటర్లు దాటి వెళ్లకూడదన్నారు. అయినా కొన్ని ప్రైవేటు విద్యా సంస్థలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నామని ఆరోపించారు.

# యోగాతో సంపూర్ణ ఆరోగ్యం



ముప్కాల్‌లో యోగా చేస్తున్న ఉపాధి కూలీలు



మగ్గిడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో..

అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల బుధవారం యోగాసనాలు వేశారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలంటే యోగా చేయడం ఒక్కటే అత్యుత్తమ మార్గమని ప్రముఖ యోగా గురువులు ఈ సందర్భంగా తెలిపారు. చాలా చోట్ల సామూహికంగా యోగా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా పాల్గొన్నారు. యోగ, ధ్యానంపై అవగాహన కల్పించి కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. – సాక్షి నెట్‌వర్క్



హాసాకొత్తూర్‌లో.. విద్యార్థులు



నవీపేటలో .. బీజేవైఎం నాయకులు



రాంమందిర్ పాఠశాలలో ..



గుమ్మిర్యాల్ పాఠశాలలో .. బీజేపీ నాయకులు

# మతసామరస్యానికి తెలంగాణ ప్రతీక

- ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి



మాక్లూర్‌లో ముస్లింలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఆర్మూర్/మాక్లూర్: తెలంగాణ రాష్ట్రం సర్వమత సామరస్యానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచిందని పీయూసీ చైర్మన్, ఆర్మూర్ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఆర్మూర్ పట్టణంలోని మిషన్ కాంపౌండ్ సీఎస్ఐ చర్చిలో, జంబి హనుమాన్ ఆలయ ప్రాంగణంలో, మాక్లూర్ మండలం బోర్గాం (కె) మసీదులో ఆధ్యాత్మిక దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో క్రైస్తవులనుద్దేశించి ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రేమ, జాలి, దయ, కరుణ పత్రీ ఒక్క మనిషపై చూపించాలన్నది ఏసు క్రీస్తు బోధనల సారాంశమన్నారు. జంబి హనుమాన్ ఆలయం వద్ద మాట్లాడుతూ..సీఎం కేసీఆర్ గత పాలకులు అమలు చేసిన పద్ధతులకు స్వస్తి పలికారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా గతంలో ఉన్న 3,645 ఆలయాలకు అదనంగా 2,043 ఆలయాలకు దూప దీప నైవేద్యాల పథకం పరిధిలో చేర్పించారన్నారు. మాక్లూర్‌లో మసీదు వద్ద మాట్లాడుతూ.. అనేక గ్రామాల్లోని ఆలయాలకు, మజీద్‌లకు ప్రత్యేక నిధులు ఇచ్చి అన్ని మతాలకు సమన్యాయం చేశానని అన్నారు. ఈ సందర్భంగా పలు ఆలయాల్లో పూజలు చేసి మసీదులు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. నిరుపేద ముస్లిం, క్రిస్టియన్లకు దుస్తులు పంపిణీ చేశారు. నూతనంగా నియమించిన జంబి హనుమాన్ ఆలయ అభివృద్ధి కమిటీతో ప్రమాణ స్వీకారం చేపించారు. మాక్లూర్ మండలం బోర్గాం(కె)లో పలువురు ఎమ్మెల్యే సమక్షంలో పార్టీలో చేరారు. పలు అభివృద్ధి పనులకు భూమిపూజ చేశారు. ఆర్మూర్ మున్సిపల్ కౌన్సిలర్లు, ఆర్మూర్, మాక్లూర్ ఎంపీపీలు పస్క నర్సయ్య, మాస్త ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు పండిత్ పవన్, పూజ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్, బీజేపీ ఉనికి కోల్పోవడం ఖాయం**

ఆర్మూర్: బీఆర్‌ఎస్ పార్టీలో చేరికలతో రానున్న రోజుల్లో కాంగ్రెస్, బీజేపీలు తమ ఉనికిని కోల్పోవడం ఖాయమని ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. అంకాపూర్‌లోని ఆయన నివాసంలో నందిపేట, మాక్లూర్ మండలాలకు చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నందిపేట మండల వీడీసీ సభ్యులు, మాక్లూర్ మాదిగ సంఘం సభ్యులకు గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

### మా నీటి వాటా సంగతేంటి?



మోర్తాడ్: శ్రీరాంసాగర్ ప్రాజెక్టులో బాల్కొండ నియోజకవర్గం నీటి వాటా ఎంత ఉందని ఆరెంజ్ ట్రావెల్స్ అధినేత ముత్యాల సునీల్‌కుమార్ రెడ్డి ప్రశ్నించారు. నియోజకవర్గంలో ఇప్పటికే పసుపు, మొక్కజొన్న, సోయా పంటల సాగు మొదలైనా ప్రాజెక్టు నుంచి చుక్కనీటిని ఇచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మోర్తాడ్‌లో ఆయన మాట్లాడారు. పొరుగు జిల్లాలకు శ్రీరాంసాగర్ నీటిని తరలించి ఇక్కడి రైతాంగాన్ని ఎండబెడుతున్నారని ఆయన విమర్శించారు. గతంలో పూర్తి స్థాయి నీటిమట్టంతో ఉన్న ప్రాజెక్టులో ఇప్పుడు 20 టీఎంసీల నీరే ఉందని మిగిలిన నీటిని గజ్వేల్, సిద్దిపేట్, సిరిసిల్లాలకు తరలించారని విమర్శించారు. బాల్కొండ ప్రాంత రైతుల పంటలు ఎండిపోతున్నాయని దీనికి మంత్రి ప్రశాంత్‌రెడ్డి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# యోగా సాధనతో ఆరోగ్యకర జీవితం



యోగా దినోత్సవంలో పాల్గొన్న ఆర్డీవో, ఏసీపీ



వాక్ ఫర్ యోగా ర్యాలీలో పాల్గొన్న బీజేపీ నేతలు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి



బోధన్: విజయ సాయి హైస్కూల్లో యోగాసనాలు

బోధన్: యోగ సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చని బోధన్ ఆర్డీవో రాజేశ్వర్ అన్నారు. బుధవారం విజయ సాయి హైస్కూల్‌లో నిర్వహించిన 9వ అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకల్లో ఆర్డీవో, ఏసీపీ కిరణ్‌కుమార్‌లు పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు వివిధ యోగాసనాలు ప్రదర్శించారు. యోగ మాస్టర్ సాయిలు యోగ ప్రాధాన్యత గురించి వివరించారు. స్థానిక ఆర్య సమాజ్ దయానంద్ గోశాల ఆధ్వర్యంలో వాక్ ఫర్ యోగ ర్యాలీలో బీజేపీ నియోజకవర్గ నాయకులు మేడపాటి ప్రకాష్ రెడ్డి, వడ్డీ మోహన్ రెడ్డి, ఆర్య సమాజ్ ప్రతినిధి ప్రదీప్ గుప్తా, యోగ మాస్టర్ మాధవీలు పాల్గొన్నారు. ఎల్ఐసీ బ్రాంచ్ ఆఫీసులో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఉద్యోగులు, సిబ్బందికి వైద్య పరీక్షలు చేశారు. సాలూర మండల కేంద్రంలోని వాగ్దేవీ ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులు యోగసనాలు ప్రదర్శించి ప్రతిభ చాటారని పాఠశాల హెచ్ఎం రవీందర్‌రెడ్డి తెలిపారు.

# ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘన నివాళులు



చౌట్‌పల్లిలో నివాళులర్పిస్తున్న విశ్వబ్రాహ్మణులు

కమ్మర్‌పల్లి: చౌట్‌పల్లిలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి నిర్వహించారు. గ్రామంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు గుండోజి కర్ణ, కార్యదర్శి పోలపల్లి సాయిరాం, సర్పంచ్ మారు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

**బాల్కొండ నియోజకవర్గం పరిధిలో..**

బాల్కొండ: బాల్కొండ, ముప్కాల్, మెండోరా మండలాల పరిధిలో జయశంకర్ వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తెలంగాణ జాతి పితగా ఆయనను అభివర్ణించారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమం కోసం ఆయన చేసిన పోరాటాలను కొనియాడారు.

### అలరించిన విద్యార్థుల నృత్యాలు



పెర్కిట్(ఆర్మూర్): పెర్కిట్ కాంతి హైస్కూల్ 25వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను ఆకట్టుకున్నాయి. పాఠశాల కరస్పాండెంట్ కాంతి గంగా రెడ్డి మాట్లాడుతూ.. పాఠశాల స్థాపించి నేటికి 25 ఏళ్లు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు. తమపై నమ్మకంతో పాఠశాలలో విద్యార్థులను చేర్పించిన తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

### భారీ ఎత్తున బీజేపీలో చేరికలు



పార్టీలో చేరిన వారితో రాకేష్‌రెడ్డి

మాక్లూర్: ధర్మోరా, చిక్లీ గ్రామాలలో సుమారు 250 మంది యువకులు, మహిళలు బుధవారం బీజేపీ నేత రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీలో చేరారు. రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ.. నరేంద్రమోదీ నాయకత్వాన్ని బలపర్చుటకు యువత ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణాలో అధికారంలోనికి వచ్చిన వెంటనే నిరు పేదలందరికి ప్రత్యేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామన్నారు. కేంద్రంలో నరేంద్ర మోదీ చేస్తున్న మంచి పనులకు ఆకర్షితులై బీజేపీలో చేరినట్టు యువకులు ఈ సందర్భంగా వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ నుంచి టికెట్ ఎవరికి వచ్చినా భారీ మెజార్టీతో గెలిపించుకుంటామన్నారు. బీజేపీ మండల అధ్యక్షుడు కాలగడ్డ వినోద్, అసెంబ్లీ కన్వీర్ పాలేపు రాజు, గంగోనే సంతోష్, ముప్పా గంగారెడ్డి పాల్గొన్నారు.

### సమాచారం..

**నేడు సాధారణ సర్వసభ్య సమావేశం**

నందిపేట్(ఆర్మూర్): తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం నందిపేట మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక మండల సాధారణ సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నాగవర్ధన్ తెలిపారు. ఎంపీపీ వాకిడి సంతోష్ రెడ్డి అధ్యక్షతన సమావేశం ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందన్నారు.

**ప్రతిభ చాటిన విద్యార్థులు పేర్లు నమోదు చేసుకోవాలి**

బోధన్: విద్యార్థత పోటీ పరీక్షల్లో ప్రతిభ చాటిన నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు వచ్చే నెలలో సత్కరించాలని నిర్ణయించినట్లు అయేషా ఫౌండేషన్ వ్యవస్థాపకులు, ఎమ్మెల్యే షకీల్ సతీమణి అయేషా ఫాతిమా బుధవారం తెలిపారు. ఎంసెట్, నీట్, జేఈఈ మె యిన్స్, డి-సెట్, యూపీఎస్సీ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ చాటిన విద్యార్థులు 26 లోపు సెల్ ఫోన్ నంబర్లు 9848477575, 9398692995, 77998 56246లకు సంప్రదించి నమోదు చేసుకోవాలని సూచించారు.

### భక్తి శ్రద్ధలతో ఆధ్యాత్మిక దినోత్సవం



సాలూరలోని హనుమాన్ ఆలయంలో..

తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా బుధవారం బీఆర్‌ఎస్ నాయకులు ఆధ్యాత్మిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజలు, మసీదులు, చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన ఆలయాల అభివృద్ధి గురించి నాయకులు వివరించారు. – సాక్షి నెట్‌వర్క్

### వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



పీవీఆర్ మల్టీప్లెక్స్(ఆర్మూర్)

| | |
|---|---|
| స్క్రీన్-1 – | ఆదిపురుష్ (3డీ-తెలుగు) - 3.10<br>ది ఫ్లాష్ - 12.00, 6.55, 10.05 |
| స్క్రీన్-2 – | ఆదిపురుష్ (3డీ-తెలుగు) - 8.00, 11.45, 3.30, 7.15, 11.00 |
| స్క్రీన్-3 – | ఆదిపురుష్ (2డీ-తెలుగు) - 10.30, 2.15, 6.00, 9.45 |
| స్క్రీన్-4 – | ఆదిపురుష్ (2డీ-తెలుగు) - 11.00, 2.45, 6.30, 10.15 |

## సంక్షిప్తం

**రుణమాఫీ అమలు చేయాలని వినతి**

నవీపేట: సీఎం కేసీఆర్ ఇచ్చిన ఏకకాల రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో రైతులు బుధవారం తహసీల్దార్ వీర్‌సింగ్‌కు వినతి పత్రం అందజేశారు. సంఘం జిల్లా నాయకులు దేవేందర్ సింగ్, కిషన్ పాల్గొన్నారు.

**రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి**

రెంజల్(బోధన్): అర్హులైన రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి లక్ష్మీకాంత్‌రెడ్డి సూచించారు. ఈ నెల 16వ వరకు భూమి రిజిస్ట్రేషన్ చేయించుకున్న రైతులు అర్హులని వివరించారు. రెంజల్‌లోని రైతు వేదికలో లేదా ఆయా గ్రామాల ఏఈవోలకు అందించాలన్నారు. రైతులు పట్టాదార్ పాస్ పుస్తకం, ఆధార్‌కార్డు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ ప్రతులను దరఖాస్తు ఫారానికి జత చేయాలని సూచించారు.

**ఏబీవీపీ నాయకుల దిష్టిబొమ్మ దహనం**

ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద బుధవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఏబీవీపీ నాయకుల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఎస్ఎఫ్ఐ నేత సిద్దాల నాగరాజు మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లాలో ఒక ప్రైవేట్ పాఠశాలలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బుక్స్, యూనిఫామ్, టై విక్రయిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు పాఠశాల ఎదుట నిరసన తెలుపుతున్న తరుణంలో స్కూల్ యాజమాన్యానికి వత్తాసు పలుకుతూ ఏబీవీపీ నాయకులు ఎస్ఎఫ్ఐ నాయకులపై కర్రలతో దాడిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడికి పాల్పడ్డా ఏబీవీపీ నాయకులపై చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చారించారు. నాయకులు జవహర్‌సింగ్, అభిరామ్, తదితరులు పాల్గొన్నారు

**'జీవితమంతా ఉద్యమాలకు ధారపోశాడు'**

ఆర్మూర్: ప్రజాపంథా మార్గ నిర్దేశకుడు డీవీ కృష్ణ తన జీవిత కాలం అంతా విప్లవోద్యమాల కోసం ధార పోశాడని సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి దేవరాం అన్నారు. ఆర్మూర్ పట్టణంలో ఆయన మాట్లాడారు. డీవీ కృష్ణ ప్రథమ వర్ధంతి సభను ఈ నెల 26వ తేదీన హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించనున్నామన్నాని తెలిపారు. వర్ధంతి సభ వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.నాయకులు కిషన్, రమేష్, దుర్గా ప్రసాద్‌పాల్గొన్నారు.

**మూడు దేవాలయాలకు దూప దీప నైవేద్య పథకం**

రుద్రూర్: మండలంలోని మూడు దేవాలయాలకు దూప దీప నైవేద్య పథకం మంజూరైనట్లు జెడ్పీటీసీ నరోజి గంగారాం తెలిపారు. అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి కృషితో బొప్పాపూర్, చిక్కడపల్లి, రాయకూర్ క్యాంప్ గ్రామాల్లోని హనుమాన్ దేవాలయాలకు ధూప దీప నైవేద్యం పథకం వర్తింపజేశారని తెలిపారు. బుధవారం ఆలయ అర్చకులకు జెడ్పీటీసీ గంగారాం నియామక పత్రాలు అందజేశారు.

**విద్యార్థులకు మజ్జిగ పంపిణీ**

పెర్కిట్(ఆర్మూర్): ఆర్మూర్ పట్టణంలోని మాధవి హైస్కూల్ విద్యార్థులకు బుధవారం ఎండ తీవ్రత ఎక్కువగా ఉండడంతో మజ్జిగను అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ తిరునగరి సింహయ్య మాట్లాడుతూ ..డీహైడ్రేషన్‌కు గురి కాకుండా ఉండడానికి మజ్జిగను అందజేస్తున్నట్లు తెలిపారు.